క్లుప్తంగా

క్షేత్రపాలకుడికి ఆకుపూజ



స్వామివారికి వెండి పుష్పాలు అందజేస్తున్న దాతలు లింగయ్యగౌడ్‌- కనకమ్మ దంపతులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : బూరుగడ్డలోని శ్రీశాలమ్లీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడికి మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఆరాధన, క్షేత్రపాలకుడికి పంచామృతాలతో అభిషేకం, గంధ సింధూరం, పానకం, వడ పప్పు, పండ్లు, నారికేళం, పులిహోర, వడ మాల, ప్రసాద నివేదనలతో పూలదండ, ఆకు పూజ, ఆరగింపు, మంగళాశాసనం, పాశుర ఉచ్ఛరణ, తీర్థప్రసాదగోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గోపాలపురంనకు చెందిన చీకూరి లింగయ్యగౌడ్‌- కనకమ్మ దంపతులు రూ.30 వేల విలువ గల వెండి పుష్పాలను ఆలయ ఈఓకు అందజేశారు. ఆలయ చైర్మన్‌ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన నవ్య భర్త మల్లేపల్లి భాస్కర్‌ ఇటీవల మృతి చెందాడు. దీంతో విద్యోదయ హైస్కూల్‌లో 2011- 2012 విద్యా సంవత్సరంలో నవ్యతో పాటు కలిసి విద్యనభ్యసించిన చిన్న నాటి స్నేహితులు రూ.40వేల ఆర్థికసాయాన్ని మంగళవారం ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సైదులుకు ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

నేరేడుచర్ల : పట్టణానికి చెందిన వేపచేదు సైదులు కాలుకు ఇటీవల గాయం కావడంతో కాలు తీసివేశారు. దీంతో లక్ష్మీ సాయి సిరి సూపర్‌ మార్కెట్‌ యాజమాని యాద సురేష్‌ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించిన 39 వేల 300 రూపాయలను మంగళవారం బాధితుడికి అందించారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సుంకర క్రాంతి కుమార్‌, అనీల్‌రెడ్డి, శంకరాచారి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సాయి దాస్‌, మధు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్‌ ఆధ్వర్యంలో

వాసవీ, వనితా క్లబ్‌ ఆధ్వర్యంలో వేపచేదు సైదులుకు రూ. 8 వేల ఆర్థికసాయాన్ని మంగళవారం ఆ సంఘ కోశాధికారి కట్టమూడి మధు అందించారు. దాతలు తాటికొండ విజయలక్ష్మి, లవకుమార్‌, లక్ష్మణ్‌, సత్యనారాయణ, లక్ష్మి అశోక్‌, పుల్లయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్‌ యూత్‌ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామ అంబేద్కర్‌ యూత్‌ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందిపాటి శ్రీను, ఉపాధ్యక్షులుగా రామ్‌ చిన్నసైదులు, నందిపాటి రాజేష్‌, ప్రధాన కార్యదర్శిగా నందిపాటి మైకెల్‌, కోశాధికారిగా చిలక సైదులుతో పాటు మరికొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

కనుల పండువగా పవళింపు సేవ



పవళింపు సేవలో పూజారులు, భక్తులు

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని టీచర్స్‌ కాలనీలో గల శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో సోమవారం రాత్రి శ్రీకృష్ణ, గోదాదేవిల పవళింపు సేవ, శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీగోదా రంగనాయక స్వామి పవళింపు సేవ మంగళవారం రాత్రి కనుల పండువగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయంలో ఉన్న ఊయలను పూలమాలలతో అలంకరించి స్వామివార్ల ఉత్సవ మూర్తులను శయనింపజేసి భక్తిగీతాల నడుమ పవళింపు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి ఆలయంలో గీతా గోవిందం భజన మండలి గాయకులు పాడిన సంప్రదాయ కీర్తనలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌, సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేస్తా

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్‌ : నియోజకవర్గంలో వెనుకబడిన ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌ మండలంలోని అంజలిపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవులదొడ్డి నాగరాజుతో పాటు పలువురు నాయకులు సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌, కిసాన్‌ సెల్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, శ్రీను, వెంకటరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

హుజూర్‌నగర్‌ : హుజూర్‌నగర్‌ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్‌ చిలక బత్తిని సౌజన్య మంగళవారం తన అనుచరులతో పట్టణ కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి కాంగ్రెస్‌ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పి.రాజు, బి.భాస్కర్‌, జి.వీరబాబు, ఆర్‌.నరసయ్య, డి.దీవెన కుమార్‌, ఆశోదు, శ్రీను, శ్రీనివాస్‌, వీరబాబు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, రాష్ట్ర ఐటీ సెల్‌ నాయకులు శివరాంయాదవ్‌, బ్లాక్‌ కాంగ్రెస్‌ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య, నాయకులు జి.రాములు, పి.కోటమ్మ, పి.వెంకటేశ్వర్లు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌ : ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌



హుజూర్‌నగర్‌ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్‌, నాయకులు



పాలకవీడు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ముజావర్‌ జానీ

కీతవారిగూడెం నుంచి..

గరిడేపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌మియా ఆధ్వర్యంలో కీతవారిగూడెంకు చెందిన వివిధ పార్టీ వారు మంత్రి ఉత్తమ్‌ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గుండు శ్రీనివాస్‌, అమరవరపు సైదులు, మట్టయ్య, శ్రీనివాస్‌, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎం.రామ్మూర్తి, ఎస్‌.వెంకటేశ్వర్లు, బక్కయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కిసాన్‌ సెల్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, నాయకులు శ్రీను, వెంకటరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూవి సమరశీల పోరాటాలు

హుజూర్‌నగర్‌ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు జరిపిన సంఘం ఎస్‌టీయూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీఎస్‌ మూర్తి, జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, నాయకులు బంధం వెంకటేశ్వర్లు ముక్కామధు, బి.వెంకటేశ్వర్లు, ఎ.వెంకటేశ్వర్లు, కర్ల, భిక్షం, సుధాకర్‌రెడ్డి, సైదులు, కళింగరెడ్డి, బాలస్వామి, శ్రీనివాస్‌, మస్తాన్‌, వెంకట్‌రెడ్డి, రాజేష్‌, సీపీఐ నాయకుడు శ్రీనివాస్‌, గోవిందయ్య పాల్గొన్నారు.

జాన్‌పహాడ్‌ ఉర్సుకు రావాలని మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

పాలకవీడు : మండలంలో ఈ నెల 25 నుంచి జరగనున్న జాన్‌పహాడ్‌ దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి దర్గా ముజావర్‌ జానీ సోమవారం హుజూర్‌నగర్‌ క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. 26న జరగనున్న పవిత్ర గంథోత్సవానికి హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపాడు. ఆయన వెంట ఉర్సు ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలి

కోదాడ : రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రైవేట్‌ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర కేజీ టూ పీజీ విద్యాసంస్థల రాష్ట్ర నాయకుడు గింజల రమణారెడ్డి కోరారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌ విద్యాసంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు, గుండు మధు, జానివియా తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ఆభరణాల సమర్పణ



అనంతగిరి : మండల కేంద్రంలోని అనంతగిరి కొండపై తెలంగాణ శబరిమలగా విరాజిల్లుతున్న హరిహరపుత్ర అయ్యప్పకు సోమవారం ఆభరణాలు, పల్లకీని దాతలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్‌ చైర్మన్‌ కొండపల్లి వాసు ఆధ్వర్యంలో ఆభరణాలను గ్రామ శివారులోని గంగమ్మ తల్లి ఆలయం నుంచి కొండపై గల హరిహర పుత్ర అయ్యప్ప ఆలయానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అయ్యప్పస్వామికి కోల్లూరి వీరయ్య -పద్మ దంపతులు పల్లకీని బహూకరించగా, ధారావత్‌ హుస్సేన్‌, కోదాటి హితేష్‌, చందర్లపాటి సాయికృష్ణ, హిమని, గెల్లి శ్రీనివాసరావు వరలక్ష్మి రూ.3లక్షల 50వేల విలువైన వెండి నగలు అందజేశారు. రాత్రి 8 గంటలకు అయ్యప్ప జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.



ఆభరణాలను హరిహర అయ్యప్ప ఆలయానికి తీసుకువెళ్తున్న వాసు గురుస్వామి, తదితరులు

నేటి నుంచి ఉర్సు ప్రారంభం

కోదాడరూరల్‌ : మండలంలోని గుడిబండలో ఖాజాయో ఖాజాగాన్‌ ఖాజామెయినుద్దీన్‌ చిస్తీ గరీబ్‌ నవాబ్‌(ర) 80వ ఉర్సు వార్షికోత్సవం బుధవారం గంధం ఊరేగింపుతో ప్రారంభం కానుందని నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉర్సు ఉత్సవం ఉంటుందని తెలిపారు. ఉర్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

నేడు పెంపుడు కుక్కలకు టీకాల పంపిణీ

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని ఏరియా పశువైద్యశాలలో బుధవారం పెంపుడు కుక్కలకు రేబీస్‌ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతు ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పశు సంరక్షణ పక్షోత్సవాల సందర్భంగా ఈ నెల 17న నేరేడుచర్ల మండల కేంద్రంలో పెంపుడు కుక్కలకు రేబీస్‌ వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా అందజేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ అడిషనల్‌ డైరెక్టర్‌ యం.శంకర్‌రావు, వైద్యాధికారి రవి నాయక్‌ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోరాటానికి సిద్ధం కావాలి

హుజూర్‌నగర్‌ : ఎమ్మార్పీఎస్‌ నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర కోర్‌ కమిటీ సభ్యులు చింత బాబు, రాష్ట్ర వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ మేడి రమణ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఏబీసీడీ వర్గీకరణ కోసం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పి.లక్ష్మణ్‌, కె.జానయ్య, ఎం.ముక్కంటి, పి.కాటమయ్య, ఆర్‌.రాము, కె.సుధాకర్‌, ఆర్‌.నాగరాజు, బాబు, శ్రీకాంత్‌, జీవరత్నం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నేరేడుచర్ల : పట్టణంలో ఆర్మీ అమర వీరుల స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని మంగళవారం అఖిల పక్షం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర క్రాంతికుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

మోతె మండలానికి చేరుకున్న ఎస్సారెస్పీ జలాలు

మోతె : ఎస్సారెస్పీ జలాలు సోమవారం మోతె మండలానికి చేరుకున్నాయి. ఏనుబాముల నుంచి రెండు పాయలుగా విడిపోయిన ఎస్సారెస్పీ జలాలు మోతె మండలానికి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 36ఎల్‌, 22 ఎల్‌ కాల్వ ద్వారా ఎస్సారెస్పీ జలాలు రాఘవాపురం చేరడంతో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు రైతులు పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్‌ సెల్‌ రాష్ట్ర కోఆర్డినేటర్‌ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, నందిగామ కృష్ణారెడ్డి, యాట సైదులు, బొర్ర మధు, గైని గోపాల్‌, తదితరులు పాల్గొన్నారు.



రాఘవాపురం వద్ద ఎస్సారెస్పీ జలాలకు పూజలు చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

మాజీ సీఎం మాయావతి జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌ : ఉత్తరప్రదేశ్‌ మాజీ సీఎం మాయావతి పుట్టిన రోజు వేడుకలను సోమవారం హుజూర్‌నగర్‌లో బీఎస్‌పీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్‌పీ నాయకులు రాపోలు నవీన్‌ కుమార్‌, పెద్దపంగ ఉపేందర్‌, కె.నర్సింహారావు, రామస్వామి, గోవింద్‌, మట్టపల్లి, వెంకటేశ్వర్లు, సురేష్‌ బాబు, సతీష్‌ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ

నడిగూడెం : బీఎస్పీ అధినేత్రి మాయావతి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ముకుందాపురం వద్ద ఉన్న ఇందిరా అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండా భీమయ్యగౌడ్‌, జిల్లా ఇన్‌చార్జ్‌ చడపంగు రవికుమార్‌, శ్రీనివాస్‌, యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌ : ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్‌ పంపిణీ చేస్తున్న బీఎస్‌పీ నాయకులు

యువత క్రీడల్లో రాణించాలి



కల్మేట్‌తండాలో క్రికెట్‌ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ భూక్యా గోపాల్‌

పాలకవీడు : యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ భూక్యా గోపాల్‌ అన్నారు. జాన్‌పహాడ్‌ దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కల్మేట్‌తండాలో గ్రామ యూత్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలను జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజనశక్తి రాష్ట్ర కార్యదర్శి మధునాయక్‌, వెంకటి, నాగరాజు, రాము, చరణ్‌, ఆర్గనైజర్లు రంజిత్‌ వెంకటేశ్వర్లు, పాచ్యానాయక్‌, వీరన్న, దేవాలాల్‌ పాల్గొన్నారు.

ఇంటింటికీ శ్రీరాముని అక్షింతలు పంపిణీ

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్‌ గ్రామంలో అయోధ్య రామమందిర అక్షింతల కలశాలను హనుమాన్‌ యూత్‌ ఆధ్వర్యంలో సోమవారం రామాలయం నుంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్‌ సభ్యులు, గ్రామస్తులు, రామభక్తులు పాల్గొన్నారు.



హుస్సేనాబాద్‌లో అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న రామభక్తులు

అమరజీవి లక్ష్మారెడ్డి ఆశయాలు సాధించాలి



కాకి లక్ష్మారెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : అమరజీవి కాకి లక్ష్మారెడ్డి ఆశయాలు సాధించాలని తెలంగాణ ఉద్యమకారుల హుజూర్‌నగర్‌ నియోజకవర్గ కన్వీనర్‌ మేకల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం మండలంలోని అమర్‌నగర్‌లో కాకి లక్ష్మారెడ్డి 5వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం కాకి లక్ష్మారెడ్డి స్మారక నగదు రూ.50 వేల పురస్కారాన్ని శ్రీకాకుళ రైతాంగ పోరాట యోధుడు పంచాది నిర్మలకృష్ణమూర్తి కుటుంబానికి లక్ష్మారెడ్డి కుటుంబసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్‌, కాకి భాస్కర్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీను, చంద్రం, అజయ్‌, విజయ్‌, నాగరాజు, ఎల్లయ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి

నడిగూడెం : ప్రజా సమస్యలపై పోరాడాలని బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్‌ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు ఎస్‌కె.లతీఫ్‌, మేకల నాగరాజు, బందారు శోభారాణి, పాపయ్య, గుర్వయ్య పాల్గొన్నారు.

రామనరసింహారెడ్డి జయంతి



రామనరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్‌, మాజీ ఎంపీపీ, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ తాటికొండ రామనర్సింహారెడ్డి శత జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్‌, నాగయ్య, భరత్‌, మత్స్య సొసైటీ చైర్మన్‌ వీరయ్య, శ్రీలతారెడ్డి, క్రాంతికుమార్‌ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



చిలుకూరు : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన జట్టు



మఠంపల్లి : యాతవాకిళ్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

నేరేడుచర్ల : మండలంలో సంక్రాంతి, కనుమ పండుగను సోమ, మంగళవారాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు వాకిళ్లలో తీరొక్క రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటాలు ఎగుర వేసి ఆనందోత్సాహాలతో గడిపారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనతో గ్రామాల్లో సందడి నెలకొంది.

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా సోమవారం సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

హుజూర్‌నగర్‌ : సంక్రాంతి పండుగను సోమ, మంగళవారాల్లో పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే వాకిళ్లలో ముగ్గులు వేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు.

చింతలపాలెంలో..

మండల ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంగవల్లులతో వాకిళ్లను అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు.

మోతె : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం ప్రజలు సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. మహిళలు తమ వాకిళ్లలో ముగ్గులు వేశారు.

మేళ్లచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమ, మంగళ వారాల్లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా సంక్రాంతి పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిలుకూరు అభయాంజనేయస్వామి ఆలయం, చెన్నకేశవ ఆలయాల్లో పూజారి సిరికొండ అనంతకృష్ణామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. చిలుకూరులో సంక్రాంతి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా సోమవారం మకర సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేశారు.

గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో..

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మంగళవారం ముగిశాయి. ఇందులో భాగంగా యువతకు ఆటలు, విద్యార్థులకు క్విజ్‌ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాగా, గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు. మంగళవారం ఆర్మీడే సందర్భంగా గ్రామానికి చెందిన ఆర్మీ విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కళాకారుడు కొండల్‌ నిర్వహించిన ఆటపాట ప్రదర్శన ఆకట్టుకుంది. సమాఖ్య అధ్యక్షుడు విశ్రాంత కల్నల్‌ సుంకర శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శి కంకణాల మధు, కోశాధికారి గోదేశి దయాకర్‌ సభ్యులు బిట్టు మోహన్‌, సుంకర శ్రీనివాస్‌, ఆరె.శ్రీధర్‌, ఆరె.అశోక్‌, నర్సయ్య, చంద్రశేఖర్‌ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని గోపాలపురంలో సోమవారం రాత్రి ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌, ఎన్‌డీసీఎంఎస్‌ డైరెక్టర్‌ దొంగరి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ శాసనాల నాగసైదయ్య ప్రారంభించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌ దేశ్‌ముఖ్‌, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్‌, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో సంక్రాంతి సందర్భంగా బీఆర్‌ఎస్‌ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు తీరొక్క రంగులతో రంగవల్లులను అందంగా అలంకరించారు. మంగళవారం పోటీలను సర్పంచ్‌ కోలాహలం లక్ష్మీనరసింహరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ కోలాహలం కృష్ణంరాజు, ఉపసర్పంచ్‌ శాంతీనరసింహారెడ్డి, బీసీ సెల్‌ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్యయాదవ్‌, మచ్చ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని గుండెబోయినగూడెం గ్రామంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీపీ భూక్యా గోపాల్‌ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు యాతం శ్రీను, ముండ్ల నగేష్‌, యడ్ల వీరయ్య, జానపాటి హనుమంతరావు, వెంకట్‌నాయుడు, కమల బాబు, వేణు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో సోమవారం నేషనల్‌ హ్యూమన్‌ రైట్స్‌ సోషల్‌ జస్టిస్‌ ఆఫ్‌ ఇండియా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు మంగళాపెల్లి హుస్సేన్‌, సర్పంచ్‌ మంచికంటి వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నాగభూషణమ్‌, శ్రీనివాస్‌, ప్రసాద్‌ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మునగాల : మండలంలోని తాడువాయిలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా బీఎస్పీ, బీఆర్‌ఎస్‌, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు మంగళవారం రాత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌ లొడంగి సంజీవ, మాజీ సర్పంచ్‌ మాలోతు లక్యానాయిక్‌, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు కోల ఆంజనేయులు, సీపీఎం మండల కమిటీ సభ్యుడు మాతంగి వెంకన్న, బీఎస్పీ మండల అధ్యక్షుడు కోట మన్మథుడు, దాతలు జీడిమెట్ల లెనిన్‌రెడ్డి, రమేష్‌, వెంకటేష్‌, నరేష్‌, మల్లయ్య, గోవర్ధనాచారి, పోటీల నిర్వాహకులు కోట వెంకన్న, నరేష్‌, నవీన్‌, అంజి, సుమంతు పాల్గొన్నారు.

క్రికెట్‌ పోటీలు ప్రారంభం

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : చింతలపాలెంలో జై హనుమాన్‌ స్పోర్ట్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో క్రికెట్‌ టోర్నమెంట్‌ బ్యాట్స్‌మెన్‌ ఛాలెంజర్‌ ట్రోఫీని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఒక్క ఓవర్‌లో సిక్స్‌ కొడితే రూ. వేయి ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహత్యం, సర్పంచ్‌ భూక్య లక్యారాం, మాజీ సర్పంచ్‌లు కందుల సుందర మల్లేశ్వర్‌రెడ్డి, గోనె లక్ష్మీఅంకయ్య, నాయకులు సీతారెడ్డి, వెంకటరెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బాస్కెట్‌ బాల్‌ పోటీలు

హుజూర్‌నగర్‌ : పట్టణానికి చెందిన బాస్కెట్‌ బాల్‌ క్రీడాకారుడు శ్రీనాథ్‌ మెమోరియల్‌ ఆధ్వర్యంలో పట్టణంలోని వీవీఎం స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్‌ బాల్‌ క్రీడా పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ప్రథమ బహుమతిని నల్లగొండ జట్టు, ద్వితీయ బహుమతిని శ్రీనాథ్‌ మెమోరియల్‌ హుజూర్‌నగర్‌ జట్టు, తృతీయ బహుమతిని కోదాడ జట్టు, చతుర్థ బహుమతి సాగర్‌ జట్టు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో తల్లిదండ్రులు ప్రసాద్‌, నాగలక్ష్మి, సోదరి సాయి సింధూ, ప్రిన్సిపాల్‌ సుందరి, కోచ్‌ ఇషాక్‌, ఫ్రాన్సిస్‌, కుమార్‌, తిరుపతి, నాగు సాయి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

చిలుకూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా చిలుకూరులో చిలుకూరు కబడ్డీ క్రీడాకారులు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. మొదటి బహుమతి బరాఖత్‌గూడెం, రెండవ బహుమతి చిలుకూరు, మూడవ బహుమతి సర్వారం, నాల్గవ బహుమతి కల్లూరు, ఐదవ బహుమతి నడిగూడెం, ఆరవ బహుమతి ఫ్రెండ్స్‌ యూత్‌ చిలుకూరు, ఏడవ బహుమతి పోలేనిగూడెం జట్లు విజయం సాధించాయి. విజేతలకు దాతలు రిటైర్డ్‌ ఆర్మీ జవాన్‌ బాలేబోయిన సైదులు, సీనియర్‌ కబడ్డీ క్రీడాకారుడు కొడారు లక్ష్మయ్య, కొండా వెంకన్న, బాలేబోయిన రాంబాబు, రవి, బెల్లంకొండ ఉపేందర్‌, దొంతగాని నరసింహారావు, కుడుముల ప్రశాంత్‌ నగదుతో పాటు, షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొండా వినయ్‌, ఉదయ్‌, సురేష్‌, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో విన్నర్స్‌ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుక్కల నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ వంటిపులి శ్రీనివాస్‌, కీసర వెంకన్న, బండి వెంకటరెడ్డి, గడ్డం వీరయ్య, గురువయ్య, సైదులు, ప్రభాకర్‌, అంజి, ప్రసన్న, గోపి,తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్‌లో గంగిరెద్దు విన్యాసం



మునగాల : రిటైర్డ్‌ ఆర్మీ ఉద్యోగులను సన్మానిస్తున్న సమాఖ్య సభ్యులు



హుజూర్‌నగర్‌రూరల్‌ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు



నడిగూడెం : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



పాలకవీడు : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ భూక్యా గోపాల్‌



హుజూర్‌నగర్‌ : విజేతలకు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్‌ సుందరి